


శాతవాహనులు- కాన్సెప్ట్ ప్రశ్నలు

# సూర్య ప్రజ్ఞ


www.suryaa.com
suryaapragna71@gmail.com
బుధవారం 10 ఏప్రిల్ 2024
పేజీలు 8






## SSC CHSL -2024

# ఇంటర్ అర్హతతో కేంద్ర ప్రభుత్వ కొలువులు

## General English





వివరాలు 4 లో...

## వీక్లీ రౌండప్





వివరాలు 8 లో...

## జాగ్రఫీ




వివరాలు 5 లో...




DSC/TET తెలుగు సాహిత్యం 6లో...

## ఎకానమి



వివరాలు 7 లో...

APPSC / TSPSC
పోటీపరీక్షల ప్రత్యేకం

# శాతవాహనులు - కాన్సెప్ట్ ప్రశ్నలు

**1. శాతవాహనుల చక్రవర్తి యుద్ధానికి బయలు దేరినపుడు యుద్ధపరివారం ముందు నడిచే స్త్రీలుఎందరు?**
1. ఇద్దరు 2. ఆరుగురు
3. పన్నెండు మంది
4. శాతవాహన సంప్రదాయం ప్రకారం మహిళలు యుద్ధ పరివారం ముందు నడవరాదు.

**2. శాతవాహనుల ఇండ్ల నిర్మాణానికి సంబంధించి వ్యాఖ్యానాలు గమనించండి.**
ఎ. అంతస్థులకి మద్దతుగా రాతి స్తంభాలు ఉపయోగించారు.
బి. ప్రతి అంతస్థులోని గదులకు దేనికదే పై కప్పు ఉంటుంది.
సి. కిటికీలు గుర్రపునాడ ఆకారంలో ఉంటాయి.
డి. వరండాలలో మనుషులు కనపడకుండా తెరలుంటాయి.
ఇ. చిన్నని దూలాల మీద అంతస్థులు నిలబడి ఉంటాయి.
పై స్టేట్‌మెంట్‌లో ఎన్ని స్టేట్‌మెంట్‌లు నిజమయినవి?
1. నాలుగు స్టేట్‌మెంటులు నిజం
2. రెండు స్టేట్‌మెంట్‌లు మాత్రమే నిజం
3. అన్నీ స్టేట్‌మెంట్‌లు నిజం
4. ఒక్క స్టేట్‌మెంట్ మాత్రమే నిజం.

**3. శాతవాహనుల కాలంనాటి ఈ క్రింది వానిని గమనింపుము**
ఎ. పరివ్రాజకులు – సన్యాసినులు
బి. సూత్రాధ్యక్షులు – నూలు వడికేవారు
సి. చర్నులు – వేశ్యలు
డి. పణ్యాధ్యక్షులు – సరుకులు కొనేవారు
ఇ. మితికులు – రాళ్ళు కొట్టేవారు.
పై వానిలో ఎన్ని నిజమయినవి?
1. ఐదు నిజం 2. మూడు మాత్రమే నిజం
3. రెండు మాత్రమే నిజం
4. ఒక్కటి మాత్రమే నిజం.

**4. శాతవాహన చక్రవర్తుల యుద్ధ పరివారాల ముందు శత్రువును భయపెట్టే బాకా ఊదుతూ నడిచే భారీ అంగసౌష్టవం మరియు అందం కలిగిన మహిళలను ఏ దేశం నుండి రప్పించుకునేవారు? ఈ విషయాన్ని చెపుతున్న శిల్పాలు ఎక్కడ చెక్కి ఉన్నాయి?**
1. రోమ్, సాంచి శిల్పాలు
2. పర్షియా – నాగార్జున కొండ శిల్పాలు
3. గ్రీస్, అమరావతి శిల్పాలు
4. ఇండోనేషియా – అజంతా శిల్పాలు

**5. శాతవాహనుల ఒక సామంతుడైన కుబేర ఏ ప్రాంతాన్ని పాలించినట్లు ఆధారాలున్నాయి?**
1. ప్రతిపాలపురం 2. భట్టిప్రోలు
3. 1 మరియు 2 4. దీపాల దిన్నె

**6. అందమైనది, అత్యున్నత సాంకేతిక నైపుణ్యంతో కూడిన పశ్చిమ దక్కన్‌లోని కార్లే చైత్యా నిర్మాణానికి ధనాన్ని దానం చేసిన వ్యాపారి ఎవరు?**
1. బుద్ధ ఘోష 2. రేవంత
3. భూతపాల 4. భూతనాధ

**7. మహారథుల రాజత్రయిణోకరో కుమార్తె దేవీ నాగానికను వివాహమాడిన శాతవాహన రాజు?**
1. శాతకర్ణి 2. యజ్ఞశ్రీ శాతకర్ణి
3. కుంతల శాతకర్ణి 4. గౌతమీపుత్ర శాతకర్ణి

**8. ఈ క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి.**
1. గుల్మిక – గ్రామపాలనా పెద్దలు
2. మహాఆర్యక- మత కార్యక్రమాలు చూచే అధికారి
3. నిబంధనాకార–యజ్ఞయాగాదులు నిర్వహించే వ్యక్తి
4. దూతక – రాజు విదేశాంగ వ్యవహారాలు
5. నిబంధనాకార – పత్రాలు నమోదు అధికారి.

**9. నివర్తనం అనే పదం దేనికి సంబంధించినది?**
1. నాణెం 2. సైన్యం
3. భూమి 4. పన్ను (టాక్స్)

**10. శాతవాహనుల కాలంలో మహిళకు స్వేచ్ఛ లేదని చెప్పిన గ్రంథం?**
1. జాతక కథలు
2. శర్వవర్మ – కాతంత్ర వ్యాకరణం
3. గుణాఢ్యుడి బృహత్కథ
4. వాత్సాయన కామసూత్రాలు

**11. వ్యవసాయ అవసరాల నిమిత్తం చెరువుల నీటిని గొట్టాల ద్వారా ఎత్తిపోసే యంత్రాలను ఔధయంత్రాలంటారు. వీటిని ప్రస్తావించిన శాతవాహన కాలం నాటి శాసనం ఏది?**
1. నానేఘాట్ శాసనం 2. నాశిక్ శాసనం
3. మెకదోని శాసనం 4. బళ్ళారి శాసనం

**12. యజ్ఞశ్రీ శాతకర్ణి జారీ చేసిన ఓడగుర్తు గల నాణేలు దొరికిన ప్రదేశం?**
1. అరికమేడు 2. చిన్నగంజాం
3. బరుకచ్ఛం 4. ప్రతిష్ఠానపురం

**13. శాతవాహనుల కాలం నాటి తప్పగ, చోటింబ అనే పదాలు దేనికి వర్తిస్తాయి?**
1. పడవలు 2. నాణెములు
3. అమరావతి స్థూప నిర్మాణానికి దానం చేసిన వ్యాపారులు
4. గాథాసప్తసతిలో పేర్కొనబడిన ఇద్దరు రైతులు

**14. ఈ ప్రపంచం పూర్తిగా యదార్ధం కాదు, అయదార్ధం కాదు, అది నిత్యం కాదు, స్వయం అస్థిత్వం కలిగిందీ కాదు, పుట్టుక-చావు-రాక-పోక ఇవేవీ సత్యాలు కావు' అని ఆచార్య నాగార్జునాచార్యుడు చెప్పిన గ్రంథం ఏది?**
1. విజ్ఞానవాదం 2. శూన్యవాదం
3. మాధ్యమికవాదం 4. మధ్యేమార్గం







**15. ఈ క్రింది జతలలో సరికాని దానిని గుర్తించండి.**
1. మూర్ధకులు – క్షత్రియులు
2. గోలికలు – మేకల మందను కాచేవారు
3. గుల్మికులు – గ్రామపాలనా పెద్దలు
4. హాలికులు – భూమిని నాగళ్ళతో దున్నేవారు
5. మూర్ధకులు – చేపలు పట్టేవారు.

**16. ఈ క్రింది జతలలో సరికాని దానిని గుర్తించండి.**
1. సౌందీకుడు – మత్తుపానీయాల అధికారి
2. కుశీలవుడు – నటుడు
3. శకులు – పర్షియన్లు
4. ప్రతీక్షానిరత శిల్పం – అమరావతీ శిల్పాలు
5. శాతవాహన రహదారులు – పెరువాలీలు

**17. శాతవాహనుల సముద్ర వ్యాపారం గురించి చెప్పే బౌద్ధ గ్రంథం పేరేది?**
1. దీప వంశ 2. మహావంశ
3. దిఘనికాయ 4. అంగుత్తరుని కాయ

**18. అవతలోకేశ్వర బుద్ధుడి గురించి ప్రస్థావన చేసిన బౌద్ధమత శాఖ ఏది?**
1. మహాశైలీయ 2. అపరమహాశైలీయ
3. మహా సాంఘీక 4. బహుశృతియ

**19. శాతవాహనుల కాలంనాటి కన్నబెన్న అనగా ఏ నదికి పేరు?**
1. గోదావరి 2. కృష్ణానది
3. పెన్నా 4. శబరి

**20. ప్రపంచంలోనే అత్యంత పెద్ద బౌద్ధ స్థూపం బోర్‌బదూర్‌లో ఉంది. ఇది ఆంధ్రాలోని ఏ బౌద్ధ స్థూపాన్ని పోలి ఉన్నది?**
1. భట్టిప్రోలు 2. అమరావతి
3. ఘంటసాల 4. జగ్గయ్యపేట

**21. శాతవాహనుల కాలం నాటి శ్రేణి చేయని విధి ఏది?**
1. సమయధర్మం
2. వడ్డీకి డబ్బులివ్వడం
3. ప్రజల ధనానికి ట్రస్టీగా ఉండడం
4. అమ్మకపు సరుకుల ఉత్పత్తి పరిశీలన
5. చక్రవర్తికి పాలనలో సహాయపడడం

**22. శాతవాహన అనునది?**
1. జాతిని సూచించే శబ్దం
2. వంశాన్ని సూచించే శబ్దం
3. తెగకు చెందిన పదం
4. గోత్రనామం

**23. తల్లిపేరుని తన పేరు ముందు పెట్టుకొని పాలించే ఆచారం శాతవాహనుల్లో ఏ రాజు కాలం నుండి ప్రారంభమయినది?**
1. కుంతీపుత్ర శాతకర్ణి
2. వాశిష్ఠిపుత్ర ద్వితీయ పులోమావి
3. వాశిష్ఠిపుత్ర శాతకర్ణి
4. గౌతమీపుత్ర శాతకర్ణి

**24. ఈ క్రింది వానిలో సరికాని జత ఏది?**
1. బృహత్కథ – పైశాచిక ప్రాకృతం
2. శర్వవర్మకాతంత్రం – సంస్కృతం
3. గాథాసప్తశతి – మహారాష్ట్రీ ప్రాకృతం
4. వాత్సాయన కామసూత్రాలు – ప్రాకృతం

**25. ధాన్యకటకాన్ని గౌతమీపుత్ర శాతకర్ణి ఏలుతున్నపుడు ప్రతిష్ఠానుపురాన్ని ఏలుతున్నది ఎవరు?**
1. శకనహపాణ
2. వాశిష్ఠిపుత్ర శాతకర్ణి
3. వాశిష్ఠిపుత్ర ద్వితీయపులోమావి
4. శకచస్తన

**26. నవనగరాలు నిర్మించి నవనగరస్వామి అని బిరుదు పొందినది?**
1. గౌతమీపుత్ర శాతకర్ణి 2. యజ్ఞశ్రీ శాతకర్ణి
3. వాశిష్ఠిపుత్ర రెండో పులోమావి
4. రెండో శాతకర్ణి

**27. శాతవాహనుల కాలంలో విలాస వస్తువులు ఏ దేశానికి ఎగుమతి అయ్యాయి?**
1. గ్రీస్ 2. బాలి
3. ఇటలీ 4. శ్రీలంక

**28. ఆంధ్రాను పాలించిన ప్రాచీన రాజవంశీయుల్లో క్షత్రియులు ఎవరు?**
1. శాతవాహనులు 2. ఇక్ష్వాకులు
3. శాలంకాయనులు 4. ఆనందగోత్రులు

**29. ఈ క్రింది బిరుదుల్లో సరికానిది?**
1. క్షత్రియ దర్పమాన మర్ధన – గౌతమీపుత్రశాతకర్ణి
2. ఆగమనిలయ – గౌతమీపుత్రశాతకర్ణి
3. శక సంహారి – గౌతమీపుత్రశాతకర్ణి
4. శకారి – గౌతమీపుత్రశాతకర్ణి
5. ఏకబ్రాహ్మణ – గౌతమీపుత్రశాతకర్ణి
6. త్రిసముద్రతోయపీతవాహన – గౌతమీపుత్రశాతకర్ణి

**30. శాతవాహన పాలకులు తమ పాలనలో విరివిగా ప్రాధాన్యం ఇచ్చిన అంశం ఏది?**
1. యుద్ధాలు చేసి రాజ్య విస్తరణ కావించడం
2. వర్ణాశ్రమ ధర్మములు కాపాడడం
3. విరివిగా వర్తక వ్యాపారాలు చేసి రాజ్యాభివృద్ధి
4. వర్ణసంకరం జరిగేటట్లు చూడడం

**31. శాతవాహన రాజ్యాన్ని అత్యధికంగా 56 సంవత్సరాలు పాలించినది ఎవరు?**
1. రెండవ శాతకర్ణి 2. శ్రీముఖుడు
3. వాసిష్ఠిపుత్ర శాతకర్ణి 4. అపిలకుడు

**32. నాణేల ఆధారంగా పూర్తిస్థాయిలో మనకు లభించిన శాతవాహన రాజు ఎవరు?**
1. శ్రీముఖుడు 2. గౌతమీపుత్ర శాతకర్ణి
3. వాశిష్ఠిపుత్ర శాతకర్ణి 4. మూడవ పూలమావి

**33. శాతవాహనుల కాలంలో అత్యంత రాజాధరణ పొందిన మతం ఏది?**
1. వైదిక మతం 2. బౌద్ధ మతం
3. జైనమతం 4. భాగవత వైష్ణవం

**34. ఈక్రింది బిరుదులలో సరికాని దానిని గుర్తించుము?**
1. క్షత్రియ దర్పమాన బిరుదు గౌతమీపుత్ర శాతకర్ణిది
2. ఆగమనిలయ బిరుదు గౌతమీపుత్ర శాతకర్ణిది
3. శకాసంహారి గౌతమీపుత్ర శాతకర్ణి బిరుదు కాదు.
4. ఏకబ్రాహ్మణగా గౌతమీపుత్ర శాతకర్ణి పిలవబడ్డారు.
5. త్రిసముద్రతోయ పీతవాహనగా గౌతమీపుత్ర శాతకర్ణిని చరిత్రకారులు వర్ణించారు.

**35. యజ్ఞశ్రీ శాతకర్ణి జారీ చేసిన ఓడ గుర్తు గల నాణెములు ఏ లోహంతో తయారు చేయబడినవి?**
1. బంగారం 2. వెండి
3. రాగి 4. ఇవేవీ కావు

**36. శాతవాహన చక్రవర్తులకు వ్యక్తిగత రక్షకులుగా ముఖ్యంగా అంగరక్షకులుగా మహిళా బాడీగార్డ్స్ ఉండేవారు. దీనికి చెందిన శిల్పాలు కార్లే చైతన్యంపై చెక్కబడి ఉన్నాయి. ఇందులోని శిల్పాలలో గౌతమీ పుత్ర శాతకర్ణికి మహిళా అంగరక్షకులు కాపలా కాస్తున్నట్లుగా శిల్పం చెక్కబడి ఉన్నది. కాగా ఈ మహిళల అలంకరణ దుస్తులను గమనిస్తే వీరు పరదేశీ మహిళలని తెలుస్తున్నది. కాగా వీరు ఏ దేశానికి చెందిన మహిళలు?**
1. శ్రీలంక 2. గ్రీస్
3. రోమ్ 4. కంబోడియా

**37. శాతవాహనుల రాజమాత గౌతమీ బాలశ్రీ ఈమె ఎవరిని నవనగర స్వామి అని తరచుగా సంబోధిస్తూ ఉండింది?**
1. తన కుమారుడిని 2. తన సోదరుడిని
3. తన మనవడిని
4. సాక్షాత్తు తన అభిమాన దేవుడైన శివుడిని

**జవాబులు :**
1)1, 2)3, 3)1, 4)3, 5)3, 6)3, 7)1, 8)3, 9)3, 10)4, 11)2, 12)2, 13)1, 14)2, 15)5, 16)5, 17)3, 18)3, 19)2, 20)2, 21)5, 22)2, 23)4, 24)4, 25)3, 26)3, 27)3, 28)2, 29)4, 30)2 31)1, 32)1, 33)1, 34)3, 35)4, 36)2, 37)3



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# SSC CHSL-2024

# ఇంటర్ అర్హతతో కేంద్ర ప్రభుత్వ కొలువులు..

**ఇంటర్మీడియట్ అర్హతతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనుకునే వారికి సువర్ణావకాశం. కేంద్ర ప్రభుత్వ విభాగాలలో గ్రూప్-సి పోస్టులైన లోయర్ డివిజనల్ క్లర్క్ (ఎల్‌డిసి), జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి ఉద్యోగాల భర్తీకై స్టాఫ్ సెలక్షన్ కమిషన్ 3,712 పోస్టులతో భారీ నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు ఈ పరీక్షను తెలుగులో రాసే అవకాశం ఉంది. ఈ వివరాలు తెలుసుకుందాం...**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 'కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్-2024' (సీహెచ్ఎస్ఎల్) పరీక్ష నోటిఫికేషన్ వెలువడింది. ఈ నోటిఫికేషన్ కింద వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, మంత్రిత్వ శాఖలు, ట్రైబ్యునళ్ల తదితర సంస్థల్లో లోయర్ డివిజనల్ క్లర్క్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితర పోస్టులను భర్తీ చేస్తారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) 2024 నోటిఫికేషన్ ద్వారా దాదాపు 3,712 పోస్టులను భర్తీ చేస్తారు.

**విద్యార్హతలు**

12వ తరగతి లేదా ఇంటర్‌మీడియట్ అర్హత గల వారు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి ఆగస్టు 01, 2024 నాటికి ఇంటర్ ఉత్తీర్ణులయ్యే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మినిస్ట్రీ, కల్చర్ మినిస్ట్రీ విభాగాల్లో డేటా ఎంట్రీ పోస్టులకు మాత్రం ఇంటర్‌లో తప్పనసరిగా సైన్స్ గ్రూప్‌తో మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.

**వయోపరిమితి**

అభ్యర్థుల వయసు ఆగస్టు 01, 2024 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే అభ్యర్థులు ఆగస్టు 02, 1997 నుంచి ఆగస్టు 01, 2006 మధ్య జన్మించి ఉండాలి.

**వయోపరిమితిలో సడలింపు**

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగ అభ్యర్థులకు కేటగిరీ ఆధారంగా 10 నుంచి 15 సంవత్సరాలు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. మాజీ సైనికోద్యోగులు, వితంతువులు తదితర వర్గాలకు కూడా గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. పూర్తి వివరాలలకు ఎస్సెస్సీ వెబ్‌సైట్ చూడండి.

**దరఖాస్తు ఫీజు**

జనరల్ అభ్యర్థులు రూ. 100 దరఖాస్తు ఫీజుగా చెల్లించాలి. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు ఎలాంటి ఫీజు చెల్లించనవసరం లేదు.

**ఎంపిక విధానం**

టైర్-1, టైర్-2 పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారు. ఈ రెండు దశల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు కంప్యూటర్ టెస్ట్ లేదా టైపింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. ఇది కేవలం అర్హత పరీక్ష మాత్రమే.

**జీతభత్యాలు**

ఎంపికైన అభ్యర్థులకు ఎల్‌డీసీ, జేఎస్ఏ పోస్టులకు రూ.19,900 నుంచి 63,200 వరకు, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు రూ.25,500 నుంచి 81,100 వరకు, డేటా ఎంట్రీ ఆపరేటర్ గ్రేడ్-ఎ పోస్టులకు రూ.29,200 నుంచి 92,300 వరకు జీతభత్యాలు ఉంటాయి.

**దరఖాస్తు విధానం :**

అర్హత గల అభ్యర్థులు యస్‌యస్‌సి వెబ్‌సైట్ https://ssc.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. దరఖాస్తు చేసేముందు అభ్యర్థుల వెబ్‌సైట్‌లోని నిబంధనలు, సూచనలను జాగ్రత్తగా చదవాలి. వాటి ఆధారంగా దరఖాస్తు పూరించాలి. ముందుగా అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఒన్‌టైమ్ రిజిష్ట్రేషన్ (ఓటిఆర్)ను పూర్తి చేయాలి. ముందుగా అభ్యర్థులు చక్కని పాస్‌పోర్ట్ సైజు ఫోటో, స్కానింగ్ చేసిన తమ సంతకము, తమ విద్యార్హతల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఫోటో, సంతకాల స్కానింగ్ నిర్ణీత పరిమాణంలో ఉండేలా (10 నుండి 20 కె.బి.) జాగ్రత్త పడాలి. ఒకవేళ దరఖాస్తులో ఏమైనా వివరాలు తప్పుగా ఎంటర్ చేస్తే దరఖాస్తు సవరణకు మే 10, మే 11 తేదీలలో తమ దరఖాస్తులోని తప్పులను సవరించుకునే అవకాశం ఉన్నది. దీనికి అభ్యర్థులు అదనపు ఫీజు చెల్లించాలి.

**పరీక్షా కేంద్రాలు :**

తెలుగు రాష్ట్రాలలో ఈ క్రింది కేంద్రాలలో పరీక్ష నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్రాలు - చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విజయనగరం, విజయవాడ, విశాఖపట్నం. తెలంగాణలోని పరీక్ష కేంద్రాలు - హైదరాబాదు, కరీంనగర్, వరంగల్. అభ్యర్థులు ప్రాధాన్యతా క్రమంలో 3 పరీక్షా కేంద్రాలను పేర్కొనాలి.

**పరీక్షా విధానం :**

యస్‌యస్‌సి సిహెచ్‌యస్ఎల్ పరీక్షను రెండు స్థాయిలలో నిర్వహిస్తుంది. టైర్-1,టైర్-2. ఈ రెండు స్థాయిలు కంప్యూటర్ ఆధారిత పరీక్షలే (సిబిటి).

**టైర్-1 పరీక్ష :** దీనిలో 4 విభాగాలు ఉంటాయి. మొత్తం



100 ప్రశ్నలు రెండువందల మార్కులకు ఉంటాయి. సమయం 60 నిమిషాలు ఉంటుంది.

1. జనరల్ ఇంగ్లీష్
2. జనరల్ ఇంటలిజన్స్
3. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్
4. జనరల్ అవేర్‌నెస్

పై నాలుగు విభాగాలూ ఒక్కో దానిలో 25 ప్రశ్నలుంటాయి. ఒక ప్రశ్నకు 2 మార్కుల చొప్పున 50 మార్కులుంటాయి. తప్పు సమాధానాలకు నెగిటివ్ మార్కులు (0.5) ఉంటాయి. ఈ పరీక్ష ప్రశ్నాపత్రం ఇంగ్లీష్, హిందీతో పాటు ప్రాంతీయ భాషలో కూడా రాయవచ్చు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు తెలుగులో రాసే అవకాశం ఉన్నది.

**కనీస అర్హత మార్కులు :** జనరల్ అభ్యర్థులు 30%, ఓబిసి, ఈబిసి అభ్యర్థులు 25%, ఇతర క్యాటగిరి అభ్యర్థులు 20% కనీస మార్కులు సాధించినపుడే వారు ఈ పోస్టులకు అర్హులవుతారు. టైర్-1 మార్కుల ఆధారంగా (విభాగాల వారీగా) టైర్-2కు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. టైర్-2 మార్కుల ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు.

**టైర్-2 పరీక్ష :** దీనిలో ఈ క్రింది సబ్జెక్టులుంటాయి.

| | ప్రశ్నలు | మార్కులు |
|---|---|---|
| **సెక్షన్-1** | | |
| 1. మాథమాటికల్ ఎబిలిటి | 30 | 90 |
| 2. రీజనింగ్ & జనరల్ ఇంటలిజెన్స్ | 30 | 90 |
| **సెక్షన్-2** | | |
| 1. ఇంగ్లీష్ లాంగ్వేజ్, కాంప్రెహెన్షన్ | 40 | 120 |
| 2. జనరల్ అవేర్‌నెస్ | 20 | 60 |
| **సెక్షన్-3** | | |
| 1. కంప్యూటర్ నాలెడ్జ్ | 15 | 45 |
| 2. స్కిల్ టెస్ట్ - టైపింగ్ టెస్ట్ | 15 | 45 |

టైర్-1 మార్కుల ఆధారంగా అభ్యర్థులను టైర్-2కు ఎంపిక చేస్తారు. అభ్యర్థులు టైర్-2లో అన్ని పేపర్లు రాయాలి. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ ఛాయిస్‌లో ఉంటాయి. టైర్-2లో తప్పు ప్రశ్నలకు 1 మార్క్ కోత విధిస్తారు. కంప్యూటర్ నాలెడ్జ్ పరీక్ష అర్హత మాత్రమే. స్కిల్ టెస్ట్/ టైపింగ్ టెస్ట్‌లు అర్హత పరీక్షలు మాత్రమే. వీటిని ర్యాంకింగ్‌కు పరిగణలోకి తీసుకోరు.

**సూచనలు :**

- ముందుగా సిలబస్‌ను (టైర్1,2) పూర్తిగా అధ్యయనం చేయాలి. మీకు ఏఏ అంశాలు పరిచయం ఉన్నాయి, ఏవి కొత్తవి విభజించుకోవాలి. దాని ఆధారంగా ప్రణాళిక తయారుచేసుకోవాలి.
- ఆయా అంశాలలో మీ బలం, బలహీనత ఆధారంగా స్వంత టైంటైబుల్ తయారుచేసుకోండి.
- స్టడీ నోట్స్ ప్రిపేర్ చేసుకోండి. సూత్రాలు, ముఖ్యాంశాలు టేబుల్స్‌లో రూపొందించుకొని చదివితే బాగా గుర్తుంటాయి.
- గత ప్రశ్నాపత్రాల ఆధారంగా ముఖ్యమైన టాపిక్స్‌ను గుర్తించాలి. ఏఏ అంశాలపై ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయో గుర్తించండి.
- నమూనా ప్రశ్నాపత్రాలు సాధన చేయడం ద్వారా సమయపాలన అలవడుతుంది.

**ముఖ్యమైన తేదీలు ..**

- ఆన్‌లైన్ దరఖాస్తులకు ప్రారంభ తేదీ: ఏప్రిల్ 08, 2024.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 07, 2024.
- దరఖాస్తు సవరణ తేదీలు: మే 10 నుంచి 11 వరకు.
- టైర్-1(ఆన్‌లైన్) పరీక్ష తేదీలు: జులై 1, 2, 3, 4, 5, 8, 9, 10, 11, 12.
- టైర్-2 (ఆన్‌లైన్) పరీక్ష తేదీ: తరువాత ప్రకటిస్తారు.

## Syllabus (Tier-I):

**1 English Language:** Spot the Error, Fill in the Blanks, Synonyms/ Homonyms, Antonyms, Spellings/ Detecting mis-spelt words, Idioms & Phrases, One word substitution, Improvement of Sentences, Active/ Passive Voice of Verbs, Conversion into Direct/ Indirect narration, Shuffling of Sentence parts, Shuffling of Sentences in a passage, Cloze Passage, Comprehension Passage.

**2 General Intelligence:** It would include questions of both verbal and non-verbal type. The test will include questions on Semantic Analogy, Symbolic operations, Symbolic/ Number Analogy, Trends, Figural Analogy, Space Orientation, Semantic Classification, Venn Diagrams, Symbolic/ Number Classification, Drawing inferences, Figural Classification, Punched hole/ pattern-folding & unfolding, Semantic Series, Figural Pattern-folding and completion, Number Series, Embedded figures, Figural Series, Critical Thinking, Problem Solving, Emotional Intelligence, Word Building, Social Intelligence, Coding and de-coding, Numerical operations, Other sub-topics

**3. Quantitative Aptitude:**

**3.1 Number Systems:** Computation of Whole Number, Decimal and Fractions, Relationship between numbers.

**3.2 Fundamental arithmetical operations:** Percentages, Ratio and Proportion, Square roots, Averages, Interest (Simple and Compound), Profit and Loss, Discount, Partnership Business, Mixture and Allegation, Time and distance, Time and work.

**3.3 Algebra:** Basic algebraic identities of School Algebra and Elementary surds (simple problems) and Graphs of Linear Equations.

**3.4 Geometry:** Familiarity with elementary geometric figures and facts: Triangle and its various kinds of centres, Congruence and similarity of triangles,Circle and its chords, tangents, angles subtended by chords of a circle, common tangents to two or more circles.

**3.5 Mensuration:** Triangle, Quadrilaterals, Regular Polygons, Circle, Right Prism, Right Circular Cone, Right Circular Cylinder, Sphere, Hemispheres, Rectangular Parallelepiped, Regular Right Pyramid with triangular or square Base.

**3.6 Trigonometry:** Trigonometry, Trigonometric ratios, Complementary angles, Height and distances (simple problems only) Standard Identities like sin2.. + Cos2..=1 etc.,

**3.7 Statistical Charts:** Use of Tables and Graphs: Histogram, Frequency polygon, Bar-diagram, Pie-chart.

**4 General Awareness:** Questions are designed to test the candidates general awareness of the environment around him and its application to society. Questions are also designed to test knowledge of current events and of such matters of everyday observation and experience in their scientific aspect as may be expected of an educated person. The test will also include questions relating to India and its neighboring countries especially pertaining to History, Culture, Geography, Economic Scene, General policy and scientific research.

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued from last week..)

**16. Before the Names of superlative degress**

Eg : The tallest, the biggest, the shortest

- The most beautiful, the best
- Aruskha is the Tallest heroin in the telugu industry
- Janaki is the most beautiful girl of all girls

**17.Before the names of musical instruments**

Eg: The tabala, The voilin, the drum

- Srikrishna Plays the flute
- He can play the Veena

**18.before the names of abbriviative types of countries.**

Eg : The USA, The UK, The USSR, The UAE, the UK

- I want to settle in the UK
- She is working in the USA

**19.Before the names of political parties and organisations.**

Eg : The BJP, The CPI, The PRP

- The UNO, the NATO
- Narendra may join the BJP
- He is working in the CPI

**20. In Comparisons**

- ఒక సాధారణమైన వ్యక్తిని /స్థలాన్ని ఒక రంగంలో already ప్రసిద్ధి గాంచిన మరొక వ్యక్తితో గానీ /స్థలంలో కాని పోల్చి చెప్పే సందర్భంలో ' The' ఉపయోగిస్తాం.

Eg : Bombay is the monchester of India

- Tenali is the paris of Andhra
- Kalidasa is the Shakespear of telugu literature.

**21.Before the names of News papers, Magazines Novels, Epics,**

Eg : The Hindu, The Andhra Prabha

- The Mahabharata, The Ramayana
- My father reads the Hindu every day
- Did you read the Mahabharata last year ?

**22.Before the names of languages in the meaning of 'people'** ప్రజలు అనే అర్థం వచ్చే సందర్భంలో / languages ముందు 'The' ఉపయోగించాలి.

Eg : Telugu = Telugu భాష

- The telugu = Telugu ప్రజలు

Eg : The Telugu are clever

x Telugu is a difficult language to learn

The English ruled india

x English is an international language

**23.Before the names of adjectives in the meaning of people**

ప్రజలు అనే అర్థం వచ్చే సందర్భంలో adjectives ముందు 'The' పొందాలి.

Eg : Poor = పేద The poor –పేదలు

Rich = దనిక The Rich = దనికూలు

The rich are exploiting the poor

The Rich should help the poor

**24.When common noun comes second time**

Eg : I saw a girl yesterday, The girl is very beautiful.

We visited a temple last year, - temple is an ancient one

**25.Before : The names of Army, Navy, Airforce**

Eg : The army, The Navy, The Airforce

I want to get a job in the Army

I want to get a jon in the Army

Is She working in the Navy ?

**26.Before the names of wars, battles, pacts, alliance**

& Movements, weapons

Eg : The first world war

The Puna Pact

The Quit India Movement

My grand father participated in the Quit India movement.

Puna Pact was held between Gandhi and Ambedkar

**27.Before The names of buses, trains, ships, planes, missiles, rockets and sub marines**

Eg : The Narayanadri Express

The titanic

The Arya batta

I left for Delhi in the Dadar Express

Will you come to my house in the Sabari express

**28.Before the names of universities**

Eg : The S.V. University, The Kakatiya University

I want to get a seat in the JNTU

She is doing MBA in The S.V. University

**29.Before the names of govt depts.**

Eg : The dept of police, the dept of education

She is working in the Medical department

She wants to get a job in the Police dept.

**30.Before the names of banks, clubs, theatres,**

Statidiums, libraries, parks,

Eg : The ICICI, The officer's club, the konark theatre

She is Working in the ICICI

I saw her in the Lumbini park

**Omission of Articles (Articles ఎక్కడ ఉపయోగించకూడదు.)**

1) Before proper Nouns

Eg : x Murali is my close friend

x Hyderabad is a beautiful city

2)Before common Nouns

Eg: x Man is mortal

x Woman is man's mate

3)Before Abstractive Nouns

Eg : x love is blind

x Honesety is the best polity

Note : Abstractive nouns అనేవి ఒక వ్యక్తి




## Articles

లక్షణంగా వస్తే ఆర్టికల్ వస్తుంది.

The love of Swetha is very danger

The Honesty of Kiran is appreciatable

**4) Before material Nouns**

Eg : x Gold is costly

x Iron is available here

Note : Material Nouns ఒక వ్యక్తి లక్షణంగా వస్తే ఆర్టికల్ వస్తుంది.

Ramana presented Janaki a gold ring.

It is an iron box

The gold ring which she presented me is very costly

**5) Before names of games**

Eg : Sachin plays x cricket

Murali Plays x Tennis

**6. Before relations**

Eg : x Mother came here yesterday

x Father will give you money tomorrow

**7. Before the names of meal items**

(Tiffin, lunch, supper, dinner, breakfast).

Eg : She took x lunch here yesterday)

I take x dinner in your house tomorrow

Note : ఒకే metal item ప్రత్యేకించి ఉపయోగిస్తే/ చెప్తే The వస్తుంది.

The breakfast prepared by my sister is delicious

**8. Before the names of colour (రంగుల పేర్ల ముందు)**

x white , x black, x yellow

x red, x blue, x white

She is coming in x white

**9. Before the names of singular mountain names**

ఒకే ఒక్క కొండ/ పర్వతం/ శిఖరం/ గుట్ట పేరు ముందు)

EG: x Everest is the highest peak in the world

x Dodabetla is the highest mountain the Nilgiries

**10.Before the names of Uncountable nouns**

x Furniture

x Information

x News

x Knowledge

**Practice Exercise - 1**

1. Ramesh goes to x school every day by bus
2. I have mentally become a woman in order to steal into her heart
3. I want to study at a university abroad.
4. He is a European
5. The Ganga is the largest in 1869.
6. The Suez canal opened in 1869
7. x Iron is a useful metal
8. Rama rao is the only honest man in this city.
9. At last a warrior in him was aroused
10. Girija is searching for a job now - a -days
11. I saw an accident this morning
12. What's the name of that man we met yesterday
13. It is an honour to me
14. She is a one eyed girl
15. We had dinner in the best restaurant in town
16. I saw a one- eyed person 3 days ago
17. My father is a professor
18. The pacific is the biggest ocean in the world
19. It is an ocean
20. The sun rises in the East
21. Murali is a lecturer
22. The person who is standing there is my sister.
23. We visited the charminar last year.
24. Who is the CM of Andhra pradesh
25. What is the capital of AP
26. Hyderabad is a beautiful city
27. Lord Krishna is always seen playing on the flute.
28. We will return in an hour
29. x Everest is the highest peak in the world.

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



APPSC Group -1 Prelims General Studies

# INDIAN GEOGRAPHY

(గత వారం తరువాయి...)

**ఇటీవల కాలంలో APPSC,TSPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్ట్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 17-3-2024న జరిగిన Group-I ప్రశ్నాపత్రంలోని Indian Geography ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం. ముందుగా ప్రశ్నలకు జవాబులు గుర్తించి, కీ తో వాటిని సరిచూసుకోండి. దీని ఆధారంగా పోటీ పరీక్షలకు మీ ప్రిపరేషన్‌ను మెరుగు పరుచుకోండి...**

**పార్ట్ - డి**

**జాగ్రఫీ**

**91. క్రిందివి అగ్నిపర్వతాల క్రియాశీలత వలన ఏర్పడిన అంతర్గమ భూస్వరూపాలు మరియు వాటి విశిష్ట లక్షణాలు :**

1. బాథోలిత్‌లు : భూపటలపు లోతైన పొరల వద్ద సాధారణంగా భారీ ద్రవ్యరాశి గల గ్రానైట్‌తో కూడిన అగ్నిశిలలు.
2. ఫాకోలిత్ లు : భారీ అగ్నిశిల గుట్టలుగా ఏర్పడి దాని పై ఉపరితలం గోపురం ఆకారంలో ఉంటుంది.
3. డైక్‌లు : శిల ఘనీభవించినపుడు భూమికి దాదాపు లంబంగా గోడ లాంటి నిర్మాణాలు ఏర్పడుతాయి.
4. సిల్‌లు : అంతర్గమ అగ్నిశిలలు దాదాపు సమాంతరంగా ఏర్పడే నిర్మాణాలు.

పైన పేర్కొన్న వాటిలో ఏవి సరిగ్గా జతపరచబడినవి?

1, 1,2 మరియు 3 2. 1,2 మరియు 4
3. 1,3 మరియు 4 4. 1,2,3, 4

**92. క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. అన్ని రకాల ఫెల్ట్ స్పార్‌లలో సిలికాన్ మరియు ఆక్సిజన్లు సాధారణ మూలకాలు మరియు సోడియం, పొటాషియం, కాల్షియం, అల్యూమినియం మొదలైనవి నిర్దిష్ట ఫెల్ట్ స్పార్ రకాలులోనే కనిపిస్తాయి.
2. దాదాపు నాల్గవవంతు భూపటలం, ఫెల్డ్‌స్పార్ మరియు క్వార్ట్జ్ తో కూడి ఉంటుంది.

పై ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. ప్రకటన 1 మాత్రమే
2. ప్రకటన 2 మాత్రమే
3. రెండూ 4. ఏదీ కాదు.

**93. సరికాని ప్రకటనను గుర్తించండి :**

1. భూస్వరూప ప్రక్రియలు భూమి ఉపరితలపు ఆకృతీకరణలో మార్పులను తీసుకువస్తాయి
2. భూపటల విరూపణ మరియు అగ్నిపర్వత ప్రక్రియ అనేవి అంతర్జనిత భూస్వరూప ప్రక్రియలు.
3. బహిర్జనిత మరియు అంతర్జనిత శక్తులు భూ పదార్థాలపై భౌతిక ఒత్తిళ్ళు మరియు రసాయన చర్యలకు కారణమవుతాయి.
4. పర్వత మాలోద్భవం అనేది ఖండాంతర నిర్మాణ ప్రక్రియ.

**94. క్రింది కారకాలు మృత్తిక (నేల) ఏర్పాటును నియంత్రిస్తాయి.**

1. మాతృశిల 2. స్థలాకృతి
3. శీతోష్ణస్థితి 4. జీవసంబంధ చర్యలు
5. కాలం

పైన పేర్కొన్న వాటిలో క్రియాశీల కారకాలు ఏవి?

1. 1,2 మరియు 3
2. 1 మరియు 3 మాత్రమే
3. 3 మరియు 4 మాత్రమే
4. 1,2, 3 మరియు 4

**95. క్రింది వాటిని జతపరచండి :**

| జాబితా - 1 (మేఘాలు) | జాబితా - 2 (వర్ణన) |
|---|---|
| ఎ. సిరస్ | 1. పాల వంటి దృశ్యరూపము |
| బి. సిరోస్ట్రాటస్ | 2. సిల్కు వంటి దృశ్యరూపము |
| సి. సిర్రోక్యుములస్ | 3. గోబీపువ్వు (కాలీఫ్లవర్) నిర్మాణం |
| డి. క్యుములస్ | 4. చిన్న గోళాకార ఆకృతులు |

**దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :**


1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-2,బి-1,సి-4,డి-3
3. ఎ-4,బి-3,సి-2,డి-1
4. ఎ-3,బి-4,సి-1,డి-2

**96. క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. నిర్వాత మండలాలు అనేవి వేగవంతమైన కదలికను కలిగి ఉండే, ఉపరితలం పై వీచే బలమైన గాలులు.
2. ఉత్తరార్ధగోళంలో వ్యాపార పవనాల వీచే దిశ వాయువ్యంగా ఉంటుంది.

పై ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. ప్రకటన 1 మాత్రమే
2. ప్రకటన 2 మాత్రమే
3. రెండూ 4. ఏదీ కాదు.




**97. సమశీతోష్ణమండల చక్రవాతాలపై తప్పైన ప్రకటనను గుర్తిఇంచండి :**

1. ఇవి మధ్య మరియు అధిక అక్షాంశాలలో అభివృద్ధి చెందుతాయి.
2. వాటికి స్పష్టమైన వాతాగ్ర వ్యవస్థ లేదు.
3. అవి ఉష్ణమండల చక్రవాతాలతో పోలిస్తే విస్తృత ప్రాంతాన్ని ప్రభావితం చేస్తాయి.
4. అవి భూమి మరియు సముద్రం మీదుగా ఉద్భవించగలవు.

**98. క్రింది వాటిని పరిగణించండి :**

1. శీతాకాలపు పొడికాలం
2. పొడికాలం ఉండదు. 3. పొడి వేడి వేసవి
4. శీతాకాలం పొడిగా మరియు చాలా తీవ్రంగా ఉంటుంది.

పై వాటలో ఏవి మధ్యధరా శీతోష్ణస్థితి లక్షణాలు కావు?

1. 1,2 మరియు 3 2. 1,2 మరియు 4
3. 2,3 మరియు 4 4. 1,3 మరియు 4

**99. గయోట్ అనునది :**

1. సముద్రపు ఉపరితలాన్ని చేరుకోని సముద్రపు అడుగుభాగం నుండి ఏర్పడిన ఎత్తైన శిఖరంతో కూడిన పర్వతం
2. కొన్నిసార్లు ఖండాంతర అంచు మరియు వాలుల మీదుగా ఖండిస్తూ ఏర్పడే ఒక లోతైన లోయ.
3. వివిధ దశలలో క్రమంగా క్షీణత ఋజువును చూపుతూ ఉండే ఒక సమతల శిఖరాన్ని కల్గి ఉండే సముద్ర పర్వతం.
4. ఉష్ణమండల మహాసముద్రాలలో కనిపించే తక్కువ ఎత్తు గల ద్వీపం, దాని కేంద్ర లోతట్టు ప్రాంతం చుట్టూ ఉన్న పగడపు దిబ్బలను కలిగి ఉంటుంది.

**100. క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. సాధారణంగా, భూజనిత నిక్షేపాలు భూమి నుండి ఉద్భవించి మరియు ప్రధానంగా ఖండాంతర అంచులలో నిక్షిప్తమవుతాయి.
2. తీరంనుండి భూజనిత నిక్షేపాల స్థూలత (రేణువుల పరిమాణం) క్రమంగా పెరుగుతోంది.
3. బురద, అతిసూక్ష్మ పదార్థాలు, భయంకరమైన నిక్షేపాలు.
4. బురద యొక్క రంగు వాటి రసాయన సంఘటన మీద ఆధారపడి ఉంటుంది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1,2 మరియు 3 2. 2,3 మరియు 4
3. 1,3 మరియు 4 4. 1 2 మరియు 4

**101. క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. తూర్పు ఆఫ్రికాలోని భారీ పగులు లోయ (విదీర్ణ దరి), సరస్సుల శ్రేణిని ఏర్పరుస్తుంది.
2. ఈ సరస్సులలో ఎక్కువ భాగం మంచినీటి సరస్సులు.
3. మాలవి సరస్సు పగులు లోయలో దక్షిణముగా చివరన ఉంది.
4. అతిపెద్దది అయిన విక్టోరియా సరస్సు, ఈ పగులు లోయలో ఒక భాగం.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1,2 మరియు 3 2. 2,3 మరియు 4
3. 1,2 మరియు 4 4. 1,3 మరియు 4

**102. క్రింది దేశాలను పరిగణించండి :**

1. చిలీ
2. వెనిజులా
3. ఈక్వెడార్
4. పెరూ
5. కొలంబియా

పై దక్షిణ అమెరికా దేశాల్లో పసిఫిక్ తీర రేఖను కలిగి ఉన్న దేశాలు ఏవి?

1. 1,2, 3 మరియు 4
2. 1,2,4 మరియు 5 3. 1,3,4 మరియు 5
4. 1,3 మరియు 4 మాత్రమే

**103. సరికాని ప్రకటనను గుర్తించండి :**

1. టైగా ప్రపంచంలోనే అతిపెద్ద భూ జీవావరణ మండలం.
2. ఈ శీతల జీవావరణ మండలం ఉత్తర అమెరికా, యూరప్ మరియు ఆసియాలోని ఉత్తర భాగంలో విస్తరించి ఉన్నది.
3. ఈ జీవావరణ మండలంలో శీతాకాలం మరియు వేసవి కాలాల మధ్య ఉష్ణోగ్రతల వ్యత్యాసం చాలా తక్కువగా ఉంటుంది.
4. ఈ జీవావరణ మండలంలో వర్షపాతం ఏడాది పొడవునా ఎక్కువ మధ్యస్థంగా ఉంటుంది. శీతాకాలంలో మంచు కురుస్తుంది.

**104. హిమాలయాలపై క్రింది ప్రకటనల్లో ఏవి సరైనవి?**

1. హిమాలయాలు భౌగిళక వయసు రీత్యా చిన్నవి మరియు నిర్మాణపరంగా ముడుత పర్వతశ్రేణులు.
2. ఇవి కాశ్మీర్‌లో వెడల్పుగా మరియు ఈశాన్య రాష్ట్రాల్లో ఇరుకైనవిగా ఉంటాయి.
3. ఉన్నత హిమాలయాల మడతలు అసౌష్టవ స్వభావం కలిగి ఉండి వాటి కేంద్ర భాగం గ్రానైట్‌తో కూడి ఉంటుంది.
4.ఉన్నత మరియు మధ్య హిమాలయాల మధ్య ఉన్న నిలువు సమతల లోయలను డూన్‌లు అంటారు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2,3 మరియు 4 2. 1,2 మరియు 3
3. 1,3 మరియు 4 4. 1,2,3 మరియు 4

**105. కొప్పెన్ వర్గీకరణ ప్రకారం భారతదేశంలోని క్రింది వాతావరణ ప్రాంతాలను జతపరచండి**

| జాబితా-1 (వాతావరణ రకం) | జాబితా-2 (ప్రాంతాలు) |
|---|---|
| ఎ. తక్కువ పొడి కాలంతో | 1. గోవాకు దక్షిణంగా భారతదేశ పశ్చిమతీరం |
| బి. పొడి వేసవి గల రుతుపవనాలు | 2. కోరమండల్ తీరం తమిళనాడు |
| సి. పొడి శీతాకాలం గల రుతుపవనాలు | 3. ఈశాన్య భారతదేశంలో ఎక్కువ భాగం |
| డి. పాక్షిక శుష్క గడ్డి వాతావరణం | 4. వాయువ్య గుజరాత్ |

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-1, సి-4, డి-3
3. ఎ-3, బి-1, సి-4, డి-2
4. ఎ-3, బి-4, సి-1, డి-2

**106. భారతదేశంలో గంగానది ప్రాంతం అతిపెద్ద పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది. ఆ తర్వాత, తగ్గుతున్న క్రమంలో సరైన క్రమం క్రింది విధంగా ఉంటుంది**

1. సింధు>బ్రహ్మపుత్ర>గోదావరి>కృష్ణా
2. బ్రహ్మపుత్ర>సింధు>గోదావరి>కృష్ణా
3. సింధు>గోదావరి>కృష్ణా>బ్రహ్మపుత్ర
4. బ్రహ్మపుత్ర>సింధు>కృష్ణా>గోదావరి

**107. భారతదేశంలోని ప్రధాన నేలల్లో కుళ్ళిన ఎండి గట్టిపడిన పదార్థాలు (పీట్) గల మృత్తికలు ఒకటి. ఇవి ఇక్కడ కనిపిస్తాయి?**

1. తక్కువ నిక్షాళన (లీచింగ్ యాక్టివిటీ) తో కూడిన తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాలు.
2. తీవ్రమైన నిక్షాళనతో అధిక ఉష్ణోగ్రత మరియు అధిక వర్షపాతం ఉన్న ప్రాంతాలు.
3. మంచి వృక్షసంపదతో ఉండి అధిక వర్షపాతం మరియు అధిక తేమ ఉన్న ప్రాంతాలు.
4. లవణీయతతో కూడిన పాక్షిక శుష్క వాతావరణం ఉన్న ప్రాంతాలు.

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 91)3 | 92)1 | 93)4 | 94)3 | 95)2 |
| 96)4 | 97)2 | 98)2 | 99)3 | 100)3 |
| 101)1 | 102)3 | 103)3 | 104)2 | 105)1 |
| 106)3 | 107)3 | | | |

# DSC/TET తెలుగు సాహిత్యం నమూనా ప్రశ్నలు

( గత వారం తరువాయి...)

40. క్రియా రహిత, క్రియా సహిత వాక్యాలను ఏ అంశం ఆధారంగా చెప్తారు?
ఎ. విశేషణం బి. సర్వనామం
సి. నామవాచకం డి. క్రియ

41. "నవ్యాంధ్ర సాహిత్య వీధులు" గ్రంథ కర్త?
ఎ. కురుగంటి రామయ్య
బి. కురుగంటి సీతారామయ్య
సి. కురుగంటి సోదరులు
డి. పై అందరూ

42. "వచ్చేని, తెచ్చేని, తెస్తాడు" అనేవి ఏఏ పదాలు?
ఎ. సంస్కృత పదాలు బి. తత్సమ పదాలు
సి. గ్రామ్య పదాలు డి. దేశ్య పదాలు

43. త్రిలంగదేశ వ్యవహర సిద్దంబగు భాషనేమంటారు?
ఎ. గ్రామ్యం బి. దేశ్యం
సి. త్రిలంగ దేశ్యం డి. అన్యదేశ్యం

44. "కనులములకు చుట్టము" అనే వాక్యానికి వ్యుత్పత్తర్థ పదము తెల్పుము?
ఎ. హవ్యవాహనుడు
బి. పవనాంధసులు సి. నళినీ బాంధవుడు
డి. వాయు సారథి

45. వాక్యాన్ని అర్థం చేసుకొనుటలో ఏది కీలక పాత్ర వహిస్తుంది?
ఎ. ప్రకరణం బి. వ్యాకరణం
సి. వాక్య పదీయం డి. సందర్భం

46. తొలిక్షేత్ర మహత్య్మ కావ్యము?
ఎ. పాండురంగ మహత్య్మం
బి. కాశీఖండం
సి. నృసింహపురాణం డి. భీమేశ్వర పురాణం

47. పదజాలానికి సంబంధించి అర్థంలో కలిగే మార్పునే మంటారు?
ఎ. పదజాలాభివృద్ధి బి. ప్రాతిపదిక
సి. అర్థవిపరిణామం డి. అర్థపరిణామం

48. కారకములు ఎన్ని రకములు?
ఎ. నాలుగు బి. ఏడు
సి. పది డి. ఆరు

49. కాగడా, చావడి, గంగాళం, రావు ఏ భాషా పదాలకు చెందుతాయి?
ఎ. ఉర్దూ పదాలు బి. మరాఠీ పదాలు
సి. ఒరియా పదాలు డి. కన్నడ పదాలు

50. సాంబారు, సాపాటు, అరంగేట్రం, ఇడ్లీ, వడ, మొదలగు తెలుగులోగల పదాలు ఏ భాషా పదాలు?
ఎ. తమిళం బి. ఉర్దూ
సి. మళయాళం డి. కన్నడం

51. "ప్రకృతులు" అంటే?
ఎ. తత్సమాలు బి. తద్భవాలు
సి. ప్రాకృతలు డి. ఆగమపదాలు

52. ఉండు, పడు పదాల చేరికవల్ల ఏర్పడే క్రియ లేమంటారు?
ఎ. అర్థపరిణామం బి. శబ్ద పల్లవాలు
సి. అర్థపరిమాణం డి. వర్ణసమీకరణం

53. "ప్రకరణం" అనగా?
ఎ. క్రియ బి. భావం
సి. సందర్భం డి. వ్యాఖ్య


54. "అణ్వస్త్రం" పదాన్ని విడదీయగా?
ఎ. అణువు + అస్త్రం బి. అణవ+వస్త్రం
సి. అణ+అస్త్రం డి. అణు+అస్త్రం

55. "సెలయేరు" ఏ సంధి?
ఎ. అకార సంధి బి. యణాదేశ సంధి
సి. ఆమ్రేడిత సంధి డి. యడాగమ సంధి

56. "నట్టిల్లు" ను విడదీయగా "నడు+ఇల్లు' అయితే ఇది ఏ సంధి?
ఎ. ఇకార విల్పక సంధి
బి. ద్విరుక్తటకారదేశ సంధి
సి. ఉకార సంధి డి. టుకార సంధి

57. లోకోత్తర వర్ణనానిపుణ: కవి : అన్నవారు?
ఎ. విద్యాధరుడు బి. మమ్మటుడు
సి. ఆనంద వర్దనుడు డి. విశ్వనాథుడు

58. "ఇష్టార్థవ్యవచ్ఛిన్న పదావళీ కావ్యం" అన్న కవి?




# వ్యవహారిక భాషోద్యమ పితామహుడు ఎవరు?

ఎ. ఆనందవర్దనుడు బి. భామహుడు
సి. జగన్నాథ పండితరాయలు డి. దండి

59. "శాస్త్రమునకు వ్యతిరేకమైనది కవిత్వము" అని పేర్కొన్నవారు?
ఎ. Shelly బి. Wordsworth
సి. Lehent డి. Coleridge

60. "ధ్వని సిద్ధాంతమును" ప్రతిపాదించినవాడు?
ఎ. ఆనందవర్దనుడు బి. విశ్వనాథుడు
సి. దండి డి. ఉద్భటుడు

61. "విశ్వశ్రేయ : కావ్యమ్" అని కావ్య ప్రయోజనాన్ని తెలియపరిచిన గ్రంథం?
ఎ. ఆంధ్రకౌముది బి. ఆంధ్ర శబ్దరత్నాకరం
సి. ఆంధ్ర శబ్దచింతామణి
డి. కావ్యమీమాంస

62. "పదాల సంక్షేప స్వరూపానికి" ఏమని పేరు?
ఎ. ఔప విభక్తి బి. విభక్తి
సి. సమాసం డి. సంధి

63. "అన్యపదార్థ ప్రాధాన్యం కలిగిన" సమాసము?
ఎ. అవ్యయీభావ బి. తత్పురుష
సి. బహువ్రీహి డి. వ్యధికరణం

64. లింగ, వచన, విభక్తి లేని వాటినేమంటారు?
ఎ. ప్రత్యయాలు బి. అవ్యయాలు
సి. తద్దర్మార్థకం డి. పరిచ్ఛేదాలు

65. "ఉద్యమం నెలబాలుడు" కవితా సంపుటి ఎవరిది?
ఎ. సోమసుందర్ బి. అడవి బాపిరాజు
సి. శివసాగర్ డి. నగ్నముని

66. తమ కవితా ఖండికలను "దిక్"లను పేర్కొన్న కవులు?
ఎ. భావకవులు బి. విప్లకవులు
సి. అభ్యుదయకవులు డి. దిగంబరకవులు

67. తెలుగు శతక ప్రక్రియ తొలుత ఏ మత ప్రచారానికి పనికి వచ్చింది?
ఎ. అద్వైతం బి. విశిష్టాద్వైతం
సి. ద్వైతం డి. త్రైత సిద్ధాంతం

68. తెలుగులో తొలి అచ్చ తెలుగు కావ్యం "యయాతి చరిత్ర"ను పొన్నగంటి తెలగన ఎవరికి అంకితమిచ్చాడు?
ఎ. అర్బుత్‌నాట్ దొర బి. అమీన్ ఖాన్
సి. ఇబ్రహీం కుతుబ్షా డి. మెక్‌డొనాల్డ్

69. తాను "ఉభయ భాషా కావ్యరచనా శోభితు" డనని చెప్పుకున్న కవి?
ఎ. నన్నయ బి. తిక్కన
సి. ఎఱ్ఱన డి. చానన సోమన

70. "వాణి విలాసం" కావ్యం ఎవరు రాసినట్లు చెప్తారు?
ఎ. అల్లసాని పెద్దన బి. దూర్జటి
సి. నంది తిమ్మన డి. భట్టుమూర్తి

71. "మైనారిటీ" అనే పదం ప్రధానంగా దేనిని సూచిస్తుంది?
ఎ. మతాన్ని బి. నామవాచకాన్ని
సి. సంఖ్యావాచకాన్ని డి. వర్గాన్ని

72. విప్లవ రచయితల సంఘం తొలి అధ్యక్షుడు?
ఎ. శ్రీశ్రీ బి. పాణిగ్రాహి
సి. జ్వాలా ముఖి డి. చారుమజుందార్

73. అన్ని వర్గాలతో జీవించాలని ప్రయత్నిస్తున్న ముస్లీంములను ఎన్నవ తరగతి పౌరులుగా సూచిస్తున్నారు?
ఎ. 2వ తరగతి బి. 3వ తరగతి
సి. 4వ తరగతి డి. 5వ తరగతి

74. ప్రపంచవ్యాప్తంగా గానీ భారతదేశంలోగాని సంఖ్యా పరంగా చూస్తే మైనారిటీలు కాని వారు ఎవరు?
ఎ. బౌద్ధులు బి. సిక్కులు
సి. క్రైస్తవులు డి. ముస్లింలు

75. "అచట పుట్టిన చిగురు కొమ్మైన చేవ" అనే పద్యం ఏ గ్రంథంలోనిది?
ఎ. వసు చరిత్ర బి. మను చరిత్ర
సి. ఆముక్త మాల్యద డి. శృంగార నైషధం

76. "ఉపమాసర్వాలంకార బీజము" అన్నది?
ఎ. కాళిదాసు బి. వామనుడు
సి. భామహుడు డి. ధనుంజయుడు

77. ఉమర్ ఖయ్యాం రుబాయిల అనువాదం?
ఎ. అగ్నిధార బి. పానశాల
సి. నర్తనశాల డి. ఏకవీర

78. పానుగంటి వారి "సాక్షి" వ్యాసాలలోని పాత్ర?
ఎ. గిరీశం బి. పార్వతీశం
సి. లుబ్ధావధానులు డి. జంఘాల శాస్త్రి

79. "నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు" అన్న భావ కవి?
ఎ. కృష్ణ శాస్త్రి బి. నండూరి
సి. రాయప్రోలు డి. ఆరుద్ర

80. క్రింది వారిలో భాషా శాస్త్ర పరిశోధకులు ఎవరు?
ఎ. భద్రిరాజు కృష్ణమూర్తి
బి. రారా సి. వేటూరి ప్రభాకర శాస్త్రి
డి. జి.వి సుబ్రమణ్యం

81. "అపంశయ్య" చైతన్య స్రవంతి నవలా రచయిత?
ఎ. నవీన్ బి. రావిశాస్త్రి
సి. చలం డి. బుచ్చిబాబు

82. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు ఎవరు?
ఎ. గురజాడ బి.గిడుగు రాంమూర్తి
సి. గిడుగు సీతాపతి డి. కందుకూరి

83. "Folk tales of Andra Pradesh" అనే గ్రంథం వ్రాసింది ఎవరు?
ఎ. నాయని కృష్ణకుమారి
బి. యస్.వి. జోగారావు సి. బి. రామారాజు
డి. తంగిరాల సుబ్బారావు

84. "రసికుడైనట్టి శ్రీనాథుడు...." అన్నదెవరు?
ఎ. ముద్దు పళ్ళని బి. రంగాజమ్మ
సి. ఆతుకూరుమొల్ల డి. తాళ్ళపాక తిమ్మక్క

85. తెలుగు, కన్నడ భాషలు ఒకే కొమ్మకు రెండు పువ్వులు, ఒకే తల్లికి పుట్టిన కవల పిల్లలు అన్నదెవరు?
ఎ. కోరాడ రామకృష్ణయ్య బి. బి.శేషేంద్ర
సి. యం. సోమశేఖర శర్మ
డి. నిడదవోలు వేంకటరావు

86. నన్నయ తన కావ్యానికి ప్రారంభంగా అవతారికను రచించాడు. దీనినే పీఠిక అంటారు?
ఎ. అయితే నన్నయ దీనిని ఏ పురుషలో వ్రాసాడు?
ఎ. ప్రథమ పురుష బి. మధ్యమ పురుష
సి. ఉత్తమ పురుష డి. పై అన్నీయూ

★ *ఈ క్రింది గద్య భాగాన్ని చదివి క్రింది ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి?*

రాజరాజుది చంద్రవంశం. భారతవీరులదీ చంద్ర వంశమే. తనవంశీయుల చరిత్ర వినాలని భారతాన్ని, మూలమహాభారతంలో స్ఫూర్తి లోపించకుండా ఉండేలా భారత రచనను ఆశించాడు.

87. మూలమహాభారత రచయిత ఎవరు?
ఎ. వాల్మీకి బి. నన్నయ
సి. వ్యాసుడు డి. పంపడు

88. మహాభారత చరిత్ర కోరిక కలిగిన వారు ఎవరు?
ఎ. నన్నయ బి. రాజరాజ నరేంద్రుడు
సి. నారాయణ భట్టు డి. రాజేంద్ర చోళుడు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 37.ఎ | 38.బి | 39.బి | 40.డి | 41.బి | 42.సి |
| 43.బి | 44.సి | 45.ఎ | 46.సి | 47.డి | 48.డి |
| 49.బి | 50.ఎ | 51.ఎ | 52.బి | 53.సి | 54.డి |
| 55.డి | 56.బి | 57.బి | 58.డి | 59.డి | 60.ఎ |
| 61.సి | 62.సి | 63.సి | 64.బి | 65.సి | 66.డి |
| 67.ఎ | 68.బి | 69.ఎ | 70.సి | 71.సి | 72.ఎ |
| 73.ఎ | 74.డి | 75.బి | 76.బి | 77.బి | 78.డి |
| 79.ఎ | 80.ఎ | 81.ఎ | 82.బి | 83.సి | 84.సి |
| 85.డి | 86.ఎ | 87.సి | 88.బి | | |

# గ్రూప్స్ స్పెషల్ ఎ.పి. ఎకానమీ

## ఖనిజ సంపద - ప్రాముఖ్యత

గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర మరియు దేశ స్థాయిలో ఖనిజ సంపదకు ఎంతో ప్రాధాన్యత ఉంది. భారతదేశంలో ఖనిజాలు అత్యధికంగా లభించే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ 2వ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో సున్నపురాయి, బాక్సైట్, బొరైట్స్, మైకా బీచ్ శాండ్, గ్రానైట్ మరియు 48 రకాల ఖనిజాలు విస్తారంగా లభిస్తాయి.

- చమురు, గ్యాస్ నిక్షేపాలు, మాంగనీస్, ఆస్‌బెస్టాస్, ఇనుపధాతువు, బాల్‌మట్టి, బంగారు ధాతువు, వజ్రాలు, గ్రాఫైట్, డోలమైట్, క్వార్ట్జ్, టంగ్‌స్టన్, స్టీటయిట్, సిలికా ఇసుక, యురేనియం మొదలైనవి చాలా ఎక్కువగా లభిస్తాయి.
- ఆంధ్రప్రదేశ్‌ను మినరల్ హౌస్ ఆఫ్ ఇండియా (రత్నగర్భ) అని అంటారు.

**రాష్ట్రంలో ప్రధాన ఖనిజాలు**

- బీచ్ శాండ్ - 241 మిలియన్ టన్నులు
- బంగారపు ధాతువు - 8.96 మిలియన్ టన్నులు
- గ్రానైట్ - 2788 మిలియన్ క్యూబిక్ మీటర్లు
- వజ్రాలు - 1817490 క్యారెట్లు
- బెరైటీస్ - 81 మిలియన్ టన్నులు
- బాక్సైట్ - 613 మిలియన్ టన్నులు
- సున్నపురాయి - 33150 మిలియన్ టన్నులు
- బొగ్గు - 16584 మిలియన్ టన్నులు

**ఎ.పి.లో ప్రముఖ ఖనిజాల స్థానం**

- గ్రానైట్ నిల్వల పరంగా దేశంలో ఎ.పి.-1వ స్థానం
- దేశంలో ఉత్పత్తి కాబడే ఖనిజాలలో ఎ.పి. 2వ స్థానం
- దేశంలో యురేనియం నిల్వల్లో ఎ.పి. 2వ స్థానం
- బాక్సైట్ పరంగా దేశంలో ఏ.పి. 2వ స్థానం
- సిమెంటు ఉత్పత్తి దేశంలో ఏ.పి. 2వ స్థానం
- రాష్ట్రములో 48 రకాల ఖనిజాలను గుర్తించారు.
- రాష్ట్రములో 42 రకాల ఖనిజాలను ఉత్పత్తి చేస్తున్నారు.
- భారతదేశంలో ఏ.పి.ని మినరల్ హౌస్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు.

**ఖనిజాలు - వాటి ప్రాముఖ్యత**

**సున్నపురాయి**

- కడప జిల్లా జమ్మలమడుగులో మేలురకం సున్నపురాయి లభిస్తుంది.
- సున్నపురాయి నిక్షేపాలు గుంటూరు, కడప, కర్నూలు, కృష్ణా జిల్లాల్లో లభించును.
- దేశంలో అధికంగా సున్నపురాయి నిల్వలు 33% ఏ.పి.లో ఉన్నాయి.
- సిమెంటు, కాగితం, చక్కెర మరియు రసాయనిక పరిశ్రమల్లో సున్నపురాయిని వాడతారు.

**సున్నపురాయి ఉత్పత్తి పరంగా దేశంలో వివిధ రాష్ట్రాల ర్యాంకులు**

- ర్యాంకు - 1 రాజస్థాన్
- ర్యాంకు - 2 మధ్యప్రదేశ్
- ర్యాంకు - 3 ఆంధ్రప్రదేశ్

**సున్నపురాయి ఉత్పత్తిపరంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల ర్యాంకులు**


- ర్యాంకు - 1 కర్నూలు
- ర్యాంకు - 2 కడప
- ర్యాంకు - 3 కృష్ణ
- ర్యాంకు - 4 గుంటూరు
- ర్యాంకు - 5 అనంతపురం

**వజ్రాలు -**

- రాష్ట్రవ్యాప్తంగా అనంతపురం జిల్లాలో గంజికుంట వజ్రకరూర్ వజ్రాల ఉత్పత్తికి ప్రఖ్యాతి గాంచాయి.
- లాంప్రోయిట్ మరియు కింబర్లయిట్ వజ్రాలు ఎక్కువగా అనంతపూర్, కడప, కర్నూలు, కృష్ణా జిల్లాలలో దొరుకుతాయి.
- దేశం నిల్వల్లో 16.3% ఏ.పి.లో ఉన్నాయి.
- ఇండియాలో ప్రముఖ రాష్ట్రం మధ్యప్రదేశ్
- రాష్ట్రంలో 9 జిల్లాలలో 50000 చదరపు కి.మీ. పరిధిలో సగటున 100 టన్నుల వజ్ర ఆధారిత సరకు లభ్యమవుతుంది.

**బాక్సైట్ :**

- బాక్సైట్‌ను అల్యూమినియం తయారీలో ఉపయోగిస్తారు.
- దేశంలో బాక్సైట్ నిల్వలపరంగా ఒరిస్సా ప్రథమస్థానంలో కలదు.
- రాష్ట్రములో అధిక ఉత్పత్తి విశాఖ పట్నంలో జరుగును.
- విశాఖపట్నం తూర్పుగోదావరి జిల్లాలో బాక్సైట్ నిక్షేపాలు ఉన్నాయి.




**బెరైటీస్ :**

- అన్నమయ్య జిల్లా మంగంపేట ప్రాంతములో 80 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాలు ఉన్నాయి.
- దేశంలో బెరైటీస్ నిల్వల్లో 95% ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి.
- బెరైటీస్ నిల్వలు కర్నూలు, అనంతపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కలవు.
- 2020-21లో అధికంగా బెరైటీస్ అధికంగా కడప జిల్లాలో వెలికితీసారు.

**గ్రానైట్ :**

- ఏ.పి.లో అత్యధికంగా గ్రానైట్స్ ఉన్నాయి.
- ఒక అంచనా ప్రకారం ఏ.పి.లో 2788 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్రానైట్స్ ఉన్నాయి అని తేలింది.
- ప్రపంచ స్థాయిలో మేలురకం గ్రానైట్స్ వివిధ ప్రాంతాల్లో రాష్ట్రములో దొరుకుతున్నాయి.
- చీమకుర్తిలో బ్లాక్ గెలాక్సీ, బ్లాక్ పెర్ల్, ఓషన్ బ్లూ, సిఎల్‌గ్రే
- శ్రీకాకుళంలో బ్లూ మరియు వైట్ గ్రెనైట్
- చిత్తూరులో టైగర్ స్కిన్, మదనపల్లి వైట్ గ్రానైట్
- విశాఖపట్నంలో రివర్ వైట్, కాశ్మీర్ వైట్, మూన్ వైట్
- తూర్పుగోదావరిలో ఎల్లో గ్రానైట్
- గుంటూరులో బ్లూ పారడైస్, కాపర్ గ్రీన్, ప్లాటినం బ్లూ
- కర్నూలులో చాక్లెట్ బ్రౌన్
- అనంతపురంలో చిల్లీ రెడ్
- ఇప్పుడు 400 నుండి 450 కోట్ల రూపాయల విలువైన గ్రానైట్స్ విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.
- అధికంగా అమెరికా, చైనా, జపాన్, యూరప్ మార్కెట్లకు ఎగుమతి అవుతున్నాయి.
- దేశంలో గ్రానైట్ నిల్వలు పరంగా ప్రథమస్థానంలో ఏ.పి. రాష్ట్రం ఉంది.

**బంగారం ధాతువు :**

- దేశం పరంగా 39% నిల్వలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి.
- దేశంలో ఏ.పి. ప్రథమస్థానం, కర్ణాటక 2వ స్థానంలో కలదు.
- కర్ణాటకలో కోలార్ గోల్డ్‌ఫీల్డ్ ప్రసిద్ధి చెందినది. (కెజిఎఫ్)

**యురేనియం :**

- దేశవ్యాప్తంగా జార్ఖండ్ రాష్ట్రంలో నిల్వలు అధికంగా ప్రథమస్థానంలో ఉంది.
- ఆంధ్రప్రదేశ్ 2వ స్థానంలో ఉంది.
- ఏ.పి.లో యురేనియం నిల్వలు కడప, కర్నూలు, గుంటూరు జిల్లాల్లో కలవు.
- ప్రస్తుతం యురేనియంను జార్ఖండ్ రాష్ట్రంలో జాదూగూడ మైన్స్‌లో మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు.
- 1967లో మొదటి యురేనియం ప్లాంటును యురేనియం కార్పోరేషన్ ఆఫ్ ఇండియా పేరుతో జార్ఖండ్ రాష్ట్రంలో స్థాపించారు.
- ఏ.పి.లో కూడా యురేనియం ఉత్పత్తికి చాలా అవకాశాలు ఉన్నాయి.
- కడపజిల్లా వేముల మండలం తుమ్మలపల్లి వద్ద యురేనియం కార్పోరేషన్ లిమిటెడ్ 2వ ప్లాంట్ నిర్మించాలని 2007లో ప్రకటించారు.
- రాష్ట్రంలో యురేనియం ఉత్పత్తిలో 1వ ర్యాంకులో కడపజిల్లా ఉంది.

**బీచ్‌శాండ్ :**

- ఏ.పి.లో 974 కి.మీ. పొడవైన బీచ్‌శాండ్‌లు శ్రీకాకుళం నుండి నెల్లూరు జిల్లా వరకు వ్యాపించి ఉన్నాయి.
- ఇందులో 15% నుండి 20% వరకు ఇల్మినైట్, రుటైల్, జిర్కానీ, మోనాజైట్‌లు 241 మిలియన్ టన్నులు కలిగి ఉన్నాయి.
- శ్రీకాకుళం సముద్రతీరంలో ఈ ఖనిజాలను వెలికితీయుటకు కేంద్రప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.
- మోనోజైట్ మరియు జిరేకాన్ ఖనిజాలు యురేనియం ఉత్పత్తికి ఉపయోగిస్తారు.
- బీచ్‌శాండ్ నుండి టైటానియంను కూడా వేరు చేయవచ్చును.

**ఆస్‌బెస్టాస్ :**

- దేశం మొత్తం నిల్వలలో 11% ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి.
- ఆస్‌బెస్టాస్ ఉత్పత్తి పరంగా ఎ.పి. ప్రథమస్థానంలో ఉన్నది.
- కడపజిల్లా పులివెందుల, బ్రాహ్మణపల్లి ప్రాంతాలలో ఆస్‌బెస్టాస్ వెలికితీస్తున్నారు.
- పులివెందులలో లభించే క్రైసోలైట్ ఆస్‌బెస్టాస్‌రకం విదేశాలకు ఎగుమతి అవుతుంది.
- దీనిని ఎక్కువగా భారీ ఓడల నిర్మాణంలోను, రేకుల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తారు.

**మాంగనీస్ :**

- దేశంమొత్తం నిల్వల్లో 4%నిల్వలు ఎ.పి.లో ఉన్నాయి.
- శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం జిల్లాల్లో నిక్షేపాలు ఉన్నాయి.
- ఈ ప్రాంతాల్లో లభించే మాంగనీస్‌ను జపాన్ ఇంకా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు.
- 1892లో దేశంలో మొదటిసారిగా శ్రీకాకుళం జిల్లాలో ఉత్పత్తి చేయబడింది.
- రాష్ట్రంలో ఉత్పత్తి పరంగా విజయనగరం జిల్లా 1వ ర్యాంకులో ఉంది.

**మాంగనీస్**

- ఇనుము ఉక్కు పరిశ్రమలలో, క్రిమిసంహారక మందులలో, రంగు పరిశ్రమలలో, బ్యాటరీ ఉత్పత్తులలో బాగా ఉపయోగిస్తారు.

**మైకా ఖనిజం :**


- దేశంలో మైకాఉత్పత్తిలో ఎ.పి. ప్రథమస్థానంలో ఉంది.
- మైకాను ఎలక్ట్రానిక్ వస్తువులలో ఇన్సులేటర్‌గా ఉపయోగిస్తారు.
- నెల్లూరు జిల్లాలో మస్కోవైట్ అనేది అత్యంత నాణ్యమైనదిగా ప్రసిద్ధి చెందినది.
- ఎ.పి.లో కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు,విశాఖపట్నం, జిల్లాలలో ఎక్కువగా నిక్షేపాలు ఉన్నాయి.
- 2020-21లో మైకా ఉత్పత్తి పరంగా ఎ.పి.లో నెల్లూరు జిల్లా ప్రథమస్థానంలో ఉన్నది.

**ఇనుపధాతువు :**

- కడప, కర్నూలు, అనంతపురంలో అధికంగా లభించును.
- 2020-21లో ఎ.పి.లో కడప జిల్లాలో అధికంగా ఉత్పత్తి జరిగింది.

**క్వార్ట్జ్ :**

- ఈ ఖనిజం విజయనగరం, అనంతపురం జిల్లాల్లో అధికంగా లభించును.
- దీనిని సిరామిక్స్, గ్లాస్ తయారీలో ఉపయోగిస్తారు.
- 2020-21లో ఉత్పత్తి ఆధారంగా కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉన్నది.
- ఈ విధంగా ఖనిజ సంపద దేశ మరియు రాష్ట్ర స్థాయిలో ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడును.



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

### మార్చి 25- మార్చి 31

- పేదరిక నిర్మూలనలో భారత్ పనితీరు చాలా బాగుందని 'ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డెనిస్ ఫ్రాన్సిస్ అన్నారు. డిజిటలైజేషన్‌ను భారత్ సమర్థంగా వినియోగించుకుంటోందని, ఉత్పాదకతను పెంచడం, ఖర్చును తగ్గించడం, ఆర్థిక వ్యవస్థను సమర్థంగా మార్చడంలో డిజిటలీకరణకు తోడ్పాటును అందిస్తుందని ఆయన చెప్పారు.
- ఆస్ట్రేలియా నౌకాదళానికి కీలకమైన అణుశక్తి సబ్‌మెరైన్ల తయారీ ఒప్పందంమైన ఆకస్ ను విస్తరించి దానిలో జపాన్‌ను చేర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. 2023లో బ్రిటన్ ఫారెన్ అఫైర్స్ కమిటీ ఆకస్‌లోకి జపాన్, దక్షిణ కొరియాలను తీసుకోవాలని సూచించింది. ఈ కూటమి ఏర్పాటుపై చైనా ఇప్పటికే నిరసన వ్యక్తం చేసింది. ప్రాంతీయంగా ఆయుధ పోటీని ఈ ఒప్పందం పెంచుతుందని వ్యాఖ్యానించింది.
- హమాస్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలై ఆరు నెలలు గడిచింది. ఈ యుద్ధంలో దాదాపు 35 వేల మంది మరణించగా, వేల సంఖ్యలో గాయపడ్డారు. వేలాది భవనాలు, ఇళ్లు ధ్వంసం అయ్యాయి. గాజాలో కాల్పుల విరమణ పాటించాలంటూ ఐక్యరాజ్య సమితిలోని మానవ హక్కుల మండలి తీర్మానం చేసింది. ఈ సందర్భంగా జరిగిన ఓటింగ్‌కు భారత్, ఫ్రాన్స్, జపాన్, నెదర్లాండ్స్, రొమేనియా సహా 13 దేశాలు దూరంగా ఉన్నాయి.
- 30 లక్షల టన్నుల నుంచి 1.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రం లోపల పేరుకుపోవటంతో సముద్రాలు ప్లాస్టిక్ రిజర్వాయర్‌గా మారాయని, ఆస్ట్రేలియా జాతీయ సైన్స్ ఏజెన్సీ, యూనివర్సిటీ ఆఫ్ టొరొంటో పరిశోధకుల అధ్యయనం పేర్కొంది.
- బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో బెర్నార్డ్ ఆర్నాల్ట్ మొదటి స్థానంలో నిలిచారు. ఇప్పటివరకు మొదటి స్థానంలో ఉన్న ఎలాన్ మస్క్, నాలుగో స్థానానికి పడిపోయాడు. మెటా కంపెనీ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ మూడో స్థానంలో నిలిచారు.
- 2020 నుంచి 2040 మధ్య ప్రొస్టేట్ క్యాన్సర్ కేసులు రెట్టింపయ్యే అవకాశం ఉందని ప్రముఖ వైద్య పత్రిక 'ది లాన్సెట్' అంచనావేసింది. 2020 నుంచి 2040 మధ్య కాలంలో ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడి మరణించే వారి సంఖ్య 85 శాతం పెరగవచ్చని ఈ అధ్యయనం పేర్కొంది. అల్ప, మధ్య ఆదాయ దేశాలపై ప్రొస్టేట్ క్యాన్సర్ భారం ఎక్కువగా ఉంటుందని, ప్రస్తుతం ఏటా 14 లక్షల మంది ప్రొస్టేట్ క్యాన్సర్ బారిన పడుతున్నారని, 2020లో ఈ రుగ్మత కారణంగా 3.75 లక్షల మంది మరణించారని, 2040 నాటికి ఏటా 29 లక్షల కేసులు నమోదౌతాయని, మరణాల సంఖ్య 7 లక్షలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.
- ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం కోసం పాలస్తీనా మరోసారి అభ్యర్థించింది.
- ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తిగా గుర్తింపు పొందిన వెనెజులాకు చెందిన 114 సంవత్సరాల జువాన్ విసెంటె పెరెజ్ మోరా (Juan Vicente Perez Mora) మరణించారు.
- ఈ ఏడాది భారతదేశ ఆర్థిక వృద్ధి 7.5 శాతం ఉంటుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.
- ఉత్తర కొరియా ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది.
- లిబియా ప్రధాని అబ్దుల్ హమీద్ అల్ దబేజా నివాసంపై రాకెట్ గ్రనేడ్ దాడి జరిగింది.

## రాష్ట్రీయం

- విశాఖపట్నం ఆర్‌కే బీచ్ తీరం లో విషపూరితమైన జెల్లీఫిష్ సంతతిని సముద్ర జీవశాస్త్రవేత్తలు, పరిశోధకులు గుర్తించారు. వీటిని మావ్ స్టింగర్ లేదా పర్పుల్-స్ట్రిప్డ్ జెల్లీఫిష్ అని పిలిచే అత్యంత ప్రమాదకరమైన పె లాజియా నోక్టిలుకా జాతిగా గుర్తించారు. దేశంలోని తూర్పు తీరంలో అరుదుగా కనిపించే జెల్లీఫిష్ మూడు నుంచి ఐదు సెంటీమీటర్ల పొడవాటి వ్యాసార్థంతో ఉంటుంది వీటి సంతతి పెరిగితే మత్స్య పరిశ్రమను, పర్యాటకాన్ని దెబ్బతీస్తాయని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు.
- హైదరాబాద్‌లోని కిమ్స్-ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ రఘురామ్ పిల్లరిశెట్టికి అమెరికన్ సర్జికల్ అసోసియేషన్ వాషింగ్టన్ డీసీలో గౌరవ ఫెలోషిప్‌ను ప్రదానం చేసింది. ఒక విదేశీ సర్జన్‌కు ఏఎస్‌ఏ అందించే అత్యుత్తమ గుర్తింపు ఈ ఫెలోషిప్. 144ఏళ్ల చరిత్రలో దక్షిణాసియా నుంచి ఈ అత్యున్నత గౌరవాన్ని పొందిన మూడో సర్జన్ రఘురామ్ కావడం విశేషం.
- తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని షార్‌లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ ప్రయోగ వేదికపై నుంచి అగ్నికుల్ ప్రైవేటు రాకెట్ ప్రయోగించారు.
- పాడేరులో వచ్చే నెల 19 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే మోదకొండమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.
- రాజంపేటలో బలిజపల్లె గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు.






## జాతీయం

### మార్చి 25- మార్చి 31

- ప్రపంచంలో మొట్టమొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'డెవిన్'కు పోటీగా భారత్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ డెవలపర్ వీహెచ్ ముఫీద్ ఓపెన్‌సోర్స్ ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'దేవిక'ను రూపొందించారు.
- మద్యం పాలసీ కేసులో తన అరెస్టు, రిమాండ్‌ను సవాల్ చేస్తూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది.
- ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి తనకు, తన కుటుంబ సభ్యులకు ఉన్న ప్రతి చరాస్తిని వెల్లడించాల్సిన అవసరం లేదని అరుణాచల్ ప్రదేశ్‌లోని తేజూ శాసనసభ నియోజకవర్గానికి స్వతంత్ర ఎమ్మెల్యేగా ఎన్నికైన కరిఖో క్రి కేసులోసుప్రీంకోర్టు పేర్కొన్నది. చాలా విలువైనవి, విలాసవంతమైన జీవనశైలిని ప్రతిబింబించేవి, తన అభ్యర్థిత్వంపై గణనీయ ప్రభావం చూపించేవి మినహా మిగతా చరాస్తుల విషయంలో గోప్యత పాటించే హక్కు అభ్యర్థికి ఉంటుందని స్పష్టం చేసింది.
- భారత్‌లో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేసేందుకు చైనా కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత కంటెంట్‌ను వినియోగించే అవకాశం ఉన్నదని మైక్రోసాఫ్ట్ హెచ్చరించింది.
- భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది.రెపో రేటును 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు
- అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన నూతన శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని ప్రైమ్'ను ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి రాత్రివేళ భారత్ విజయవంతంగా పరీక్షించింది.
- ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు
- కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సహా 14 మంది రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.



- ఆర్థిక సంస్కరణలకు బాటలు వేసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సహా 54మంది రాజ్యసభసభ్యులు పదవీ విరమణ చేశారు.
- భారతదేశ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ హీరో ఆయుష్మాన్ ఖురానాను 'యూత్ ఐకాన్'గా కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది.
- 2024లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని సమస్తీపూర్ స్థానం నుంచి పోటీచేస్తున్న 25 ఏళ్ల శాంభవి చౌదరి అత్యంత పిన్న వయస్కురాలిగా నిలిచారు.
- ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితా లో 200 మంది భారతీయులకు చోటు దక్కింది. గతేడాది ఈ సంఖ్య 169 మంది మాత్రమే. ఈ నివేదిక ప్రకారం భారత బిలియనీర్ల మొత్తం సంపద 954 బిలియన్ డాలర్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 116 బిలియన్ డాలర్ల నికరసంపదతో జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. 84 బిలియన్ డాలర్ల సంపదతో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ రెండో స్థానంలో నిలిచారు. 3 స్థానంలో 36.9 డాలర్లతో శివ్‌నాడార్ ఉన్నారు. 33.5 బిలియన్ డాలర్లుతో 4 స్థానంలోసావిత్రి జిందాల్ ఉన్నారు. సావిత్రి జిందాల్ భారతదేశంలోనే అత్యంత సంపన్న మహిళ కావడం విశేషం. ప్రపంచ టాప్-10 సంపన్నుల జాబితాలో భారత్ నుంచి ఒక ముఖేష్ అంబానీ మాత్రమే (9వస్థానం) ఉన్నారు.
- భారత్‌లో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరుగుతాయని ఆశిస్తున్నామంటూ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ భారత్‌లో ఎన్నికలపై ఐక్యరాజ్యసమితి తమకు చెప్పాల్సిన అవసరం లేదని కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు.
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు భారత్‌లో కలుస్తామని డిమాండ్ చేస్తున్నారని, ఈ మేరకు పలు ప్రదర్శనలు నిర్వహించారని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు నెరపాలనేది భారత్ విధానమని, భారత్ ఇంతవరకు ఇతర దేశాలపై దాడి చేయలేదని, ఇతర దేశాల భూభాగాలు ఆక్రమించ లేదన్నారు. ఇటీవల చైనా వ్యాఖ్యలను దృష్టిలో నుంచుకుని అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌దేనని స్పష్టం చేశారు.
- లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలోభారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు సాయిధ కమెండోలతో జడ్-కేటగిరి భద్రతను కల్పించారు.
- టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన టీశాట్-1ఏ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు.
- చట్టబద్ధంగా వివాహం చేసుకోనప్పటికీ సహజీవనం చేసిన జంట విడిపోతే ఆ మహిళకు పురుషుడు భరణం చెల్లించాల్సి ఉంటుందని మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది.
- మాల్దీవుల విజ్ఞప్తి మేరకు ఆ దేశానికి పరిమిత స్థాయిలో బియ్యం, గోధుమలు, నిత్యావసర వస్తువుల ఎగుమతికి భారత ప్రభుత్వం అనుమతించింది.

## విద్య, ఉద్యోగ సమాచారం

**ఏపీ గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలు**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలను వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విభాగాల్లో 899 ఉద్యోగాల భర్తీకి గ్రూప్-2 పరీక్ష నిర్వహించగా మొత్తం 4లక్షల 4వేల 37 మంది ఈ పరీక్షలు రాశారు. 1:100 నిష్పత్తిలో వీరిలో 92 వేల మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు.

**టీఎస్ ఎప్‌సెట్‌కు మూడున్నర లక్షల దరఖాస్తులు**

తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎప్‌సెట్‌కు మూడున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇంజినీరింగ్ విభాగానికి 2,50,919, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 97,995, రెండింటికి హాజరయ్యే వారు 333 మంది మొత్తంగా 3,49,247 దరఖాస్తులొచ్చాయి. ఆలస్య రుసుంతో మే 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**నీట్ పరీక్ష తేదీలో మార్పు లేదు..**

నీట్ (యూజీ) 2024 పరీక్ష వాయిదాపై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు సమాచారాన్ని నమ్మొద్దని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు వేసిన అభ్యర్థుల చేతికి ఉన్న సిరా గుర్తు వల్ల పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని గత కొంత కాలంగా ఫేక్ న్యూస్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఇది పూర్తిగా అవాస్తవమని, అలాంటి నిబంధన ఏమీ లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. నీట్ (యూజీ) పరీక్షను సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా 011-40759000 నెంబర్ లేదా neet@nta.ac.in మెయిల్ చేయవచ్చని పేర్కొంది.

**ఆంధ్రప్రదేశ్ ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు నేడే..**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 12వ తేదీన విడుదల చేసేందుకు రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పాట్లు చేసింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేస్తారు.

**జేఈఈ ర్యాంకుల ప్రకటన ఏప్రిల్ 20న**

జేఈఈ మెయిన్ తుది విడత పేపర్ 1 పరీక్షలు ఏప్రిల్ 9వ తేదీతో ముగిశాయి. ఈ పరీక్షలకు దేశ వ్యాప్తంగా సుమారు 12 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 95 శాతం విద్యార్థులు హాజరయ్యారు. తొలి, మలి విడత పరీక్షల్లో వచ్చిన మార్కుల్లో ఉత్తమ స్కోర్‌ను అంతిమంగా పరిగణనలోకి తీసుకుని ఏప్రిల్ 20వ తేదీన ర్యాంకులను ప్రకటిస్తారు.

**తెలంగాణ టెట్ 2024 దరఖాస్తు గడువు పొడిగింపు..**

తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) 2024 ఆన్‌లైన్ దరఖాస్తు గడువును గడువు ఏప్రిల్ 20 వరకు పొడిగించారు.

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ 2024 పరీక్షల కొత్త షెడ్యూల్**

లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పరీక్షలు వాయిదా పడ్డాయి. తాజా షెడ్యూల్ ప్రకారం కొత్త తేదీలు

- జూన్ 4, 5, 6 తేదీల్లో జరగాల్సిన జూనియర్ ఇంజినీర్ పరీక్షలు జూన్ 5, 6 7 తేదీల్లో నిర్వహిస్తారు
- మే 9, 10, 13ల్లో జరగాల్సిన ఢిల్లీ పోలీస్ (ఎస్ఐ) సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌లో (సబ్-ఇన్‌స్పెక్టర్) 2024 పేపర్ I పరీక్షలు జూన్ 27, 28, 29 తేదీల్లో జరుగుతాయి.
- మే 6, 7, 8 తేదీల్లో నిర్వహించాల్సిన సెలక్షన్ పోస్ట్ ఎగ్జామినేషన్ ఫేజ్ XII జూన్ 24, 25, 26 తేదీల్లో జరుగుతాయి
- కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవెల్ (10+2) (సీహెచ్‌ఎస్ఎల్) పరీక్షలు జులై 1-12 తేదీల్లో జరుగుతాయి. వివరాల కోసం ssc.gov.in వెబ్‌సైట్‌ను చూడండి.